www.aksharadarbar.com
గురువారం 16, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :88 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

కేజ్రీవాల్‌కు మినహాయింపు ఇవ్వలేదు

బెయిల్ పై సుప్రీంకోర్టు స్పష్టత

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు కు మధ్యంతర బెయిల్ పై పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయనకు ఎలాంటి ప్రత్యేక మినహాయింపులు ఇవ్వలేదని గురువారం సుప్రీం స్పష్టం చేసింది. తమ తీర్పు స్పష్టంగా ఉందని, తాము న్యాయం అనుకున్న విషయాన్నే తీర్పులో ఇచ్చామని పేర్కొంది. తాము ఇచ్చిన తీర్పుపై విమర్శనాత్మక విశ్లేషణలను స్వాగతిస్తున్నామని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వాదనలను వినేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం నిరాకరించింది.

– అక్షర దర్బార్, ఢిల్లీ:

02



కలకలం

'ప్రైవేటు' దందాపై పోలీస్ బాస్ సీరియస్

అక్షర దర్బార్ ఎఫెక్ట్

- స్టేషన్ వారీగా ప్రైవేటు డ్రైవర్లపై ఆరా
- రెగ్యులర్ డ్రైవర్లు ఎక్కడా అంటూ వాకబు
- రంగంలోకి పోలీస్ శాఖ నిఘా విభాగాలు
- మాఫియాల నుంచి కలెక్షన్స్‌పై హాట్ టాపిక్
- 'అక్షర దర్బార్' కథనం ఎఫెక్ట్

04

పోలీసు స్టేషన్లకు ప్రభుత్వం సమకూర్చిన వాహనాలను కొందరు అధికారులు ప్రైవేటు డ్రైవర్లకు అప్పగిస్తుండటాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తీవ్రంగా పరిగణిస్తున్నారు. ప్రభుత్వ డ్రైవర్లు ఉండగా పోలీసు శాఖ వెహికిల్స్ కు ప్రైవేటు డ్రైవర్లను వాడుకుంటుండటం పట్ల ఆయన సీరియస్ అవుతున్నారు. ఇదే సమయంలో ప్రైవేట్ డ్రైవర్ల ద్వారా అక్రమార్కుల నుంచి కొందరు అధికారులు వసూళ్ల దందా నిర్వహిస్తుండటంపై కూడా జిల్లా పోలీసు బాస్ ఆరా తీస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో పోలీస్ శాఖ వాహనాలు ప్రైవేటు డ్రైవర్లకు అప్పగింత, వారే కలెక్షన్లు చేస్తున్నారనే ఆరోపణలపై ఎస్పీ సమగ్ర సమాచారాన్ని తీసుకునే పనిలో ఉన్నట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లకు వాహనాలను నడిపేందుకు ప్రభుత్వం కేటాయించిన రెగ్యులర్ డ్రైవర్లను పక్కనపెట్టి వారి స్థానంలో కొందరు పోలీసు అధికారులు ప్రైవేట్ డ్రైవర్లకు తాము వినియోగించే పోలీస్ స్టేషన్ వాహనాలను అప్పగిస్తుండటం, వారిద్వారే పీడీఎస్ రైస్, గుడుంబా బెల్లం వ్యాపారులు, ఇసుకాసురుల నుంచి ముడుపులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై బుధవారం 'అక్షర దర్బార్' పత్రికలో 'ప్రైవేటు వసూళ్లు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. మాఫియాలకు కేరాఫ్ గా మారిన మానుకోట జిల్లాలో కొందరు పోలీసు అధికారులు ప్లాన్ ప్రకారం సాగిస్తున్న ఈ 'ప్రైవేటు వసూళ్ల' వ్యవహారం బయటపెట్టిన 'అక్షర దర్బార్' కథనం జిల్లాలో కలకలం రేపింది. - అక్షర దర్బార్, నిఘా విభాగం

రుణమాఫీకి కసరత్తు

02

- బ్యాంకులతో సంప్రదింపులు
- అర్హుల జాబితా తయారు చేస్తున్న అధికారులు

- డ్రైనేజీ వాటర్ వెళ్లేందుకు జేసీబీతో తవ్వకం
- స్థానికుల విస్మయం

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) అధికారులు కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విధుల నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. బల్దియా సిబ్బందిని, నిధులను తమ స్వప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారు. తాజాగా జీడబ్ల్యూఎంసీ మూడవ డివిజన్ పరిధిలోని పైడిపల్లి వద్ద ఓ కాలనీలో జరిగిన ఓ ఉదంతం ఇందుకు నిదర్శనం. జీడబ్ల్యూఎంసీలోని ఓ విభాగంలో పనిచేస్తున్న అధికారి ఒకరు ఈ కాలనీలో నివాసం ఉంటున్నారు. సదరు అధికారి బంధువులు కూడా ఇదే కాలనీలో నివసిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి బల్దియా సిబ్బందిని ఈ అధికారి తన ఇంటితో పాటు బంధువుల ఇండ్ల సమస్యలు తీర్చడానికే వినియోగిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

– అక్షర దర్బార్, వరంగల్

02

విధుల దుర్వినియోగం

బంధువుల ఇంటికి బల్దియా సిబ్బంది వినియోగం

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

విధుల నిర్వహణలో అధికార దుర్వినియోగం

- బంధువుల ఇంటికి బల్దియా సిబ్బంది వినియోగం
- డ్రైనేజీ వాటర్ వెళ్లేందుకు జేసీబీతో తవ్వకం
- స్థానికుల విస్మయం

జీడబ్ల్యూఎంసీకి చెందిన జేసీబీ, సిబ్బందితో డ్రైనేజీ శుభ్రం చేయిస్తున్న బల్దియా అధికారి

అక్షర దర్బార్, వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) అధికారులు కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విధుల నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. బల్దియా సిబ్బందిని, నిధులను తమ స్వప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి తమ బంధువుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తాజాగా జీడబ్ల్యూఎంసీ మూడవ డివిజన్ పరిధిలోని పైడిపల్లి వద్ద ఓ కాలనీలో జరిగిన ఓ ఉదంతం ఇందుకు నిదర్శనం. జీడబ్ల్యూఎంసీలోని ఓ విభాగంలో పనిచేస్తున్న అధికారి ఒకరు ఈ కాలనీలో నివాసం ఉంటున్నారు. సదరు అధికారి బంధువులు కూడా ఇదే కాలనీలో నివసిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి బల్దియా సిబ్బందిని ఈ అధికారి తన ఇంటితో పాటు బంధువుల ఇండ్ల సమస్యలు తీర్చడానికే వినియోగిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ఈ కాలనీలో సదరు అధికారి బంధువుల ఇంటి నుంచి డ్రైనేజీ నీరు బయటకు వెళ్లడానికి డ్రైనేజీ కాలువ లేదు. దీంతో అధికారి గురువారం ఉదయం ఏకంగా బల్దియా జేసీబీతో బంధువుల ఇంటి నుంచి సమీపంలో గల ఓ రోడ్డు వరకు డ్రైనేజీ వాటర్ వెళ్లేందుకు కాలువ తీయించారు. రహదారిపైకి డ్రైనేజీ నీరు వస్తే తమ రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని స్థానికులు అభ్యంతరం తెలిపారు. అయినా బల్దియా సిబ్బంది ద్వారా చేయాల్సిన పనులను అధికారి పూర్తి చేయించారు. తమ సమస్యల పరిష్కారం కోసం బల్దియా కార్యాలయం చుట్టు ఎన్నిసార్లు తిరిగినా అధికారులు, సిబ్బంది స్పందించని తరుణంలో అధికారి దగ్గరుండి బల్దియా సిబ్బందితో బంధువుల ఇంటి నుంచి డ్రైనేజీ నీరు బయటకు వెళ్లే పనులు చేయించటం చూసి స్థానికులు ఆశ్చర్య పోయారు.

రైతు రుణమాఫీకి కసరత్తు

- బ్యాంకులతో సంప్రదింపులు
- అర్హుల జాబితా తయారు చేస్తున్న అధికారులు

అక్షర దర్బార్, హైదరాబాద్: అన్నదాతకు గుడ్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ హామీ అమలు దిశగా కసరత్తు చేస్తోంది. ఈ దిశగా బ్యాంకులతో సంప్రదింపులు జరుపుతోంది. ఎప్పటిలోగా రుణాలు తీసుకున్న వారికి మాఫీ వర్తిస్తుందో ఇప్పటికే వివరాలు ప్రకటించారు. ప్రక్రియకు సంబంధించిన పూర్తి స్థాయి విధివిధానాలను సర్కారు ప్రకటించాల్సి ఉంది. ఆగస్టు 15వ తేదీలోగా రూ.2 లక్షలలోపు పంట రుణాలు మాఫీ చేస్తామని పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తాజాగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన తరుణంలో రుణమాఫీకి సంబంధించిన కసరత్తు మొదలైంది. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై కూడా అధికారులతో రేవంత్ రెడ్డి చర్చించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేయాల్సిందేనని, దానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎప్పటిలోగా రుణాలు తీసుకున్న వారికి మాఫీ వర్తిస్తుందో ఇప్పటికే వివరాలు ప్రకటించారు. పూర్తిస్థాయి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది. కుటుంబంలో ఒక రైతుకు పరిమితం చేస్తారా? లేదా ఎంత మంది తీసుకుంటే అంత మందికి మాఫీ వర్తింపజేస్తారా? అనేది తేల్చాలి. ఏప్రిల్ 1, 2019 నుంచి డిసెంబరు 10, 2023 మధ్య రూ.2 లక్షలలోపు రుణాలు తీసుకున్న, రెన్యువల్ చేసుకున్న రైతులకు మాఫీ వర్తిస్తుందని గతంలో ప్రభుత్వం ప్రకటించింది.

కేజ్రీవాల్ కు మినహాయింపు లేదు

- బెయిల్ పై సుప్రీంకోర్టు స్పష్టత

అక్షర దర్బార్, ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయనకు ఎలాంటి ప్రత్యేక మినహాయింపులు ఇవ్వలేదని గురువారం సుప్రీం స్పష్టం చేసింది. తమ తీర్పు స్పష్టంగా ఉందని, తాము న్యాయం అనుకున్న విషయాన్నే తీర్పులో ఇచ్చామని పేర్కొంది. తాము ఇచ్చిన తీర్పుపై విమర్శనాత్మక విశ్లేషణలను స్వాగతిస్తున్నామని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై ఎన్ ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, కేజ్రీవాల్ తరపు న్యాయవాది వాదనలను వినేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం నిరాకరించింది. ఈడీ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ప్రచారంలో కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలంతా ఆప్ పార్టీకి ఓటేస్తే, తాను మళ్లీ తిరిగి జైలుకు వెళ్లనంటూ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు.

జూన్ 15 డెడ్ లైన్

- నయీంనగర్ నాలా పనులపై జిల్లా కలెక్టర్
- పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

అక్షర దర్బార్, హనుమకొండ: నయీంనగర్ నాలాతో పాటు నాలాపైన ఉండే వంతెనల అభివృద్ధి నిర్మాణ పనులను జూన్ 15వ తేదీ నాటికి పూర్తి చేసేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ రాధిక గుప్తాలతో కలిసి నయీమ్ నగర్ నాలా నిర్మాణ పనుల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై రెవెన్యూ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, సర్వే విభాగం, ఇతర శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. నాలా అభివృద్ధి పనుల పురోగతి, ఎప్పటి వరకు అభివృద్ధి పనులను పూర్తి చేస్తారనే వివరాలతో పాటు నిర్మాణ పనులలో ఎదురవుతున్న ఇబ్బందులపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నాలా అభివృద్ధి పనులను త్వరితగతిన, వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికలు ముగిసినందున ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించి నాలుగైదు రోజుల్లో నిర్మాణ పనులను ఎక్కడా కూడా ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలన్నారు. నాలా పనులకు సంబంధించి సర్వే పూర్తి చేయాలని అన్నారు. మూడు రోజుల్లో సర్వే పనులను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే అనంతరం మరోసారి సమీక్షా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రాజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి వెంకన్న, ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షర దర్బార్, ములుగు: వరంగల్– ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సులభంగా తీసుకోవద్దని, తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీచేసిన సూచనలు, నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించి ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని కోరారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే 1950 ద్వారా తెలియజేయవచ్చని, సి– విజిల్ ద్వారా మద్యం, నగదు వంటివి ఎక్కడైనా పంపిణీ చేస్తున్నట్లయితే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాల పరిధిలో 6587 మంది పురుషులు, 3712 మంది మహిళలు మొత్తం 10299 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. జిల్లాలో 7 సెక్టార్లు, 7 రూట్ లలో విభజించి, జిల్లా వ్యాప్తంగా 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ బ్యాలెట్ జంబో బాక్సులు 17 సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు
ఏర్పాట్లు చేయాలి
మానుకోట కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో , ఎం.డేవిడ్ తో కలిసి ఇంటర్ పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి జూన్ 1 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు జరుగుతాయని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ షాపులను మూసివేసి 144 సెక్షన్ విధించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, మొత్తం 4679 మంది విద్యార్థులకు గానూ 16 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, డీఈవో రామారావు, ఆర్టీసీ డీఎం శివప్రసాద్, డిప్యూటీ డీఎంహెచ్వో అంబరీష్, పంచాయతీ, మున్సిపల్ శాఖ, పోస్టల్ శాఖ, విద్యుత్, పోలీసు శాఖ అధికారులు, కలెక్టరేట్ పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళి పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ వరుణ్

వేడుకగా మున్సిపల్ చైర్ పర్సన్
వివాహ వార్షికోత్సవం

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత –రామకృష్ణ వివాహ వార్షికోత్సవ వేడుకలు గురువారం పట్టణంలోని సీఎస్ఐ మిషన్ బేతెల్ అనాథ ఆశ్రమంలో జరిగాయి. 2వ వార్డు సోషల్ మీడియా ఇంచార్జీ బొచ్చు జెమిని ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు డాక్టర్ వరుణ్ చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు ఒంటేరు రవికుమార్, బొచ్చు అనిల్, ఒంటేరు సుధాకర్, బొచ్చు సంపత్, బొచ్చు అఖిల్, జీడి వంశీ, ఒంటేరు రాజు కుమార్ పాల్గొన్నారు.

డెంగీ నివారణ అందరి బాధ్యత
డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ

సమీక్ష సమావేశానికి హాజరైన వైద్య సిబ్బంది

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: డెంగీ వ్యాధి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డెంగీ వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా ఈ సంవత్సరం 'సమాజంతో భాగస్వామ్యమై, డెంగీ వ్యాధిని నివారించుదాం'అనే నినాదంతో అన్ని శాఖల సమన్వయంతో డెంగీ వ్యాధిని నిర్మూలించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధార్ సింగ్ మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం డ్రై డే- ఫ్రైడే పాటిస్తూ దోమ లార్వా ఉండే నీటి నిలువ స్థావరాలను గుర్తించి నిర్మూలించాలని సూచించారు. కార్యక్రమంలో స్టేట్ ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సత్యేంద్రనాథ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గోపాల్ రావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్య సిబ్బంది సోమేశ్వర్, కిరణ్, ప్రకాష్ రెడ్డి, కుమార స్వామి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల యూనిఫాం
సకాలంలో అందివ్వాలి
భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: పాఠశాలల పున:ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ జరగాలని కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం కలెక్టర్ భవేష్ మిశ్రా కాటారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో జీవన జ్యోతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఏకరూప దుస్తుల కుట్టు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 3,878 దుస్తుల తయారీకి జీవన జ్యోతి మండల సమాఖ్యకు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మండలంలోని పోతులవాయి, బయ్యారం గ్రామాల పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. నిధుల కొరత లేనందున పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమాల్లో డీఆర్డీవో నరేష్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీవో ఉపేంద్రయ్య, పంచాయతీ రాజ్ డీఈ సాయిలు, కుట్టు శిక్షకురాలు వనిత తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాల వరి ధాన్యానికి
బోనస్ ఇవ్వాలి

రామచంద్రారెడ్డి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: రైతులు పండించిన సన్న, దొడ్డు, మధ్యరకం అన్ని రకాల వరి ధాన్యాలకు బోనస్ ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మా రేపల్లి రామచంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముం దు వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటను విస్మరించిందని ఆరోపించారు. ఇప్పుడు కేవలం సన్న రకానికే బోనస్ ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పడం సరికాదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుగా ఆలోచించి వరి ధాన్యం పండించిన ప్రతి రైతుకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అధికారులను వివరాలు అడుగుతున్న కలెక్టర్ ప్రావీణ్య

స్ట్రాంగ్ రూముల పరిశీలన

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములను గురువారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల్లో వినియోగించి భద్రపరిచిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని, స్ట్రాంగ్ రూములకు సంబంధించిన లాగ్ బుక్, స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణకు సంబంధించిన వాచ్ రూంను కలెక్టర్ పరిశీలించారు.

నివాళులర్పిస్తున్న రామానంద్

మృతుడి కుటుంబాన్ని
పరామర్శించిన రామానంద్

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మొగిలి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ గురువారం పరామర్శించారు. ఆయనవెంట కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, ఓబీసీ పట్టణ అధ్యక్షులు పోతరబోయిన చంద్రమౌళి, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాడెం నాగేశ్వర్లు, ప్రచార కార్యదర్శి జన్ను మురళి, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, వార్డు అధ్యక్షులు చిగురు కమలాకర్, గిరగాని రమేష్, పున్నం నరసింహారెడ్డి, పెద్దపల్లి శ్రీనివాస్, నాయకులు దండెం రతన్ కుమార్, దేవండ్ల రాంబాబు, కీర్తి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి
జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : యాసంగి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ, సహకార శాఖ, తూనికలు కొలతలు, మార్కెటింగ్, డీఆర్డీఏ, పౌర సరఫరాల సంస్థ, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 117 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 16 వేల 500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాల నేపథ్యంలో కేంద్రాల్లో ధాన్యం తడవకుండా 3వేల టార్పాలిన్లను సరఫరా చేసినట్లు తెలిపారు. మాయిచ్చర్ మిషన్లు కూడా అందించామని తెలిపారు. రాబోయే 15 రోజులు చాలా కీలకమని, ఇంకా సుమారు 45 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావొచ్చని అప్రమత్తంగా ఉండి కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, డీఆర్డీవో నరేష్, పౌర సరఫరాల అధికారి నర్సింగ రావు, జిల్లా సివిల్ సప్లయ్ సంస్థ మేనేజర్ రాఘవేందర్, తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీలత, మార్కెటింగ్ శాఖ అధికారి కనక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కలకలం..!

'ప్రైవేటు' దందాపై పోలీస్ బాస్ సీరియస్

స్టేషన్ వారీగా ప్రైవేటు డ్రైవర్లపై ఆరా

- రెగ్యులర్ డ్రైవర్లు ఎక్కడా అంటూ వాకబు
- రంగంలోకి పోలీస్ శాఖ నిఘా విభాగాలు
- హాట్ టాపిక్ గా మారిన మాఫియా నుంచి కలెక్షన్స్
- 'అక్షర దర్బార్' కథనం ఎఫెక్ట్

అక్షర దర్బార్, నిఘా విభాగం:

పోలీసు స్టేషన్లకు ప్రభుత్వం సమకూర్చిన వాహనాలను కొందరు అధికారులు ప్రైవేటు డ్రైవర్లకు అప్పగిస్తుండటాన్ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తీవ్రంగా పరిగణిస్తున్నారు. ప్రభుత్వ డ్రైవర్లు ఉండగా పోలీసు శాఖ వెహికిల్స్ కు ప్రైవేటు డ్రైవర్లను వాడుకుంటుండటం పట్ల ఆయన సీరియస్ అవుతున్నారు. ఇదే సమయంలో ప్రైవేట్ డ్రైవర్ల ద్వారా అక్రమార్కుల నుంచి కొందరు అధికారులు వసూళ్ల దందా నిర్వహిస్తుండటంపై కూడా జిల్లా పోలీసు బాస్ ఆరా తీస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో పోలీస్ శాఖ వాహనాలు ప్రైవేటు డ్రైవర్లకు అప్పగింత, వారే కలెక్షన్లు చేస్తున్నారనే ఆరోపణలపై ఎస్పీ సమగ్ర సమాచారాన్ని తీసుకునే పనిలో ఉన్నట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లకు వాహనాలను నడిపేందుకు ప్రభుత్వం కేటాయించిన రెగ్యులర్ డ్రైవర్లను పక్కనపెట్టి వారి స్థానంలో కొందరు పోలీసు అధికారులు ప్రైవేట్ డ్రైవర్లకు తాము వినియోగించే పోలీస్ స్టేషన్ వాహనాలను అప్పగిస్తుండటం, వారిద్వారే పీడీఎస్ రైస్, గుడుంబా బెల్లం వ్యాపారులు, ఇసుకాసురుల నుంచి ముడుపులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై బుధవారం 'అక్షర దర్బార్' పత్రికలో 'ప్రైవేటు వసూళ్లు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. మాఫియాలకు కేరాఫ్ గా మారిన మానుకోట జిల్లాలో కొందరు పోలీసు అధికారులు ప్లాన్ ప్రకారం సాగిస్తున్న ఈ 'ప్రైవేటు వసూళ్ల' వ్యవహారం బయటపెట్టిన 'అక్షర దర్బార్' కథనం జిల్లాలో కలకలం రేపింది.

రంగంలోకి నిఘా వర్గాలు

పోలీసు శాఖలోని నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఈ శాఖలోని స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్సీ విభాగాల అధికారులు తమ నెట్ వర్క్ ద్వారా ప్రైవేటు

డ్రైవర్లు, వసూళ్లపై లోతుగా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో గల పోలీసు స్టేషన్లలో ఈ ప్రైవేటు దందా ఎక్కువగా ఉన్నట్లు నిఘా వర్గాల దృష్టికి వచ్చిందని సమాచారం. పోలీసు స్టేషన్ల వాహనాలు నడుపుతున్న ప్రైవేటు డ్రైవర్లు పీడీఎస్ రైస్, బెల్లం వ్యాపారులు, ఇసుకాసురులు, ఇతరుల నుంచి ముడుపులను వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై కూడా నిఘా వర్గాల అధికారులు సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. పోలీసు స్టేషన్లకు సంబంధించిన ప్రైవేట్ డ్రైవర్లు ఎవరెవరి నుంచి మడుపులను వసూలు చేస్తున్నారు? వాటి వెనక ఎవరు ఉన్నారు? అనే వివరాలను సమగ్రంగా తెలుసుకుంటున్నట్లు సమాచారం. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకే ఈ నిఘా వర్గాలు ప్రైవేటు వసూళ్ల వ్యవహారంపై సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు నిఘా విభాగాల అధికారుల నుంచి నేడో రేపో జిల్లా ఎస్పీకి 'ప్రైవేటు' దందాపై నివేదిక అందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే జిల్లా పోలీస్ బాస్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

అధికారులపై గరం

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామ్ నాథ్ కేకన్ ప్రైవేటు వసూళ్ల వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్నారు. గురువారం ఉదయం ఆయన ఈ వ్యవహారంపై జిల్లాలోని పలువురు స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో మాట్లాడినట్లు తెలిసింది. ఆయా పోలీసు స్టేషన్ వాహనాన్ని ప్రభుత్వ డ్రైవర్ నడుపుతున్నారా?, ప్రైవేట్ డ్రైవర్ చేతికి ఇస్తున్నారా? అనేది అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. కొన్ని పోలీసు స్టేషన్లకు ప్రభుత్వ డ్రైవర్ లేరని కొందరు అధికారులు పేర్కొనగా ప్రభుత్వ డ్రైవర్లు ఉన్న పోలీసు స్టేషన్ల వాహనాలను ప్రైవేటు డ్రైవర్లకు అప్పగిస్తున్న వైనంపై జిల్లా పోలీస్ బాస్ ఫైర్ అయినట్లు తెలిసింది. ఆయా పోలీసు స్టేషన్ కు ప్రభుత్వం కేటాయించిన డ్రైవర్లు ప్రస్తుతం ఏం చేస్తున్నారు? ఎందుకు డ్యూటీకి హాజరు కావడం లేదు? వారి స్థానంలో ప్రైవేటు డ్రైవర్లు పనిచేయడం ఏమిటి? అనే అంశాలు ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. ప్రైవేటు డ్రైవర్లను పోలీసు స్టేషన్లకు దూరం పెట్టాలని, ఇకనుంచి ప్రైవేట్ డ్రైవర్లు ఠాణాలకు రావద్దని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ పోలీసు అధికారులకు చెప్పినట్లు సమాచారం. అంతేకాదు ప్రభుత్వం పోలీసు స్టేషన్లకు కేటాయించిన డ్రైవర్ల వివరాలను కూడా తనకు అందజేయాలని పోలీస్ బాస్ పేర్కొన్నట్లు తెలిసింది.

5లోగా పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: గీసుకొండ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు జూన్ 5 కల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. గురువారం గీసుకొండ మండలంలోని పలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుర్తించబడిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాద వాతావరణంలో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కొనాయిమాకుల, గీసుకొండ మండల సమాఖ్యలచే నిర్వహించబడుతున్న ఏకరూప దుస్తుల తయారీను పరిశీలించి జూన్ 10లోగా విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ, మహాదేవపూర్-సిరోంచ జాతీయ రహదారి నిర్మాణానికి సీఏ ల్యాండ్, మీ సేవ కేంద్రాల దరఖాస్తులు, ధరణి సమస్యలు పరిష్కారంపై తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మండలాల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన భూమిని పరిశీలించాలని సూచించారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహాదేవపూర్ -సిరోంచ జాతీయ రహదారి నిర్మాణానికి అటవీ భూమికి బదులుగా ప్రభుత్వ భూమి అప్పగించాల్సి ఉన్నందున తహసీల్దార్లు గుర్తించిన భూములను అటవీ, ఆర్అండ్ బీ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఈడియం శ్రీకాంత్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కాజీపేట ఐటీఐ ప్రిన్సిపాల్ అశోక్ తెలిపారు. జూన్ 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వివిధ ట్రేడ్లలో సీట్లను రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిన భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

కాపురం చెరువులో బయటపడిన పురాతన విగ్రహం

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాపురం గ్రామ చెరువులో పురాతన విగ్రహం బయట పడింది. స్థానికుల కథనం ప్రకారం.. కాకతీయుల కాలంనాటి ఖిల్లాలను అనుకొని ఉన్న చెరువులో వేసవి కాలం నేపథ్యంలో నీరు తగ్గి చెరువు అడుగంటడంతో అరుదైన విష్ణుమూర్తి విగ్రహం బయట పడినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ఎవరైనా గుప్త నిధుల తవ్వకాల్లో భాగంగా బయట పడిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కారణం కాపురం గుట్టలు గుప్త నిధుల తవ్వకాలకు అడ్డాగా పేరుంది. గతంలో పురావస్తు శాఖ అధికారులు పలుమార్లు కాకతీయుల కాలంనాటి కాపురం గుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కానీ ఏళ్లు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.